సాక్షి కాకినాడ

గురువారం । 7 । మార్చి । 2024



అన్నదానానికి రూ.లక్ష విరాళం
సామర్లకోట: స్థానిక కుమారారామ భీమే శ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదానానికి యాల్ల వెంకట వనన సత్యప్రసాద్, పద్మజ (కాకినాడ) రూ.లక్ష విరాళం అందజేశారు.



వాహనం.. సమ్మోహనం..
దేవుళ్ల పెళ్లికి దేవలందరూ పెద్దలుగా వస్తారని ప్రతీతి. అందుకే కల్యాణ మహోత్సవాల సమయంలో దేవుళ్లను దర్శించుకోవడా నికి భక్తులు అధికంగా తరలివస్తారు.

8లో

కాలువలకు 8,970 క్యూసెక్కులు
ధవళేశ్వరం: గోదావరి డెల్టా కాలువలకు బుధవారం 8,970 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టాకు 2,650, మధ్య డెల్టాకు 1,720, పశి ్చమ డెల్టాకు 4,600 క్యూసెక్కులు వదిలారు. బ్యారేజీ వద్ద 9.10 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది.



న్యూస్‌రీల్

వైఎస్సార్ సీపీ నుంచి పితాని అన్నవరం సస్పెన్షన్



కాకినాడ రూరల్: పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు ఫిర్యాదులు రావడంతో క్రమశిక్షణ కమిటీ సిఫా రసు మేరకు కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన డాక్టరు పితాని అన్నవరం వైఎస్సార్ సీపీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ మేరకు బుధవారం రాత్రి పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కాకి నాడ జిల్లా, రూరల్ నియోజవర్గానికి చెందిన అన్నవరంను వైఎస్సార్‌సీపీ నుంచి సస్పెండ్ చేసి నట్టు కేంద్ర కార్యాలయం పేర్కొంది.

10న గురుకులం ప్రవేశ పరీక్షలు

తుని రూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయం సంస్థలో ఐదు, ఇంటర్మీడియెట్ మొదట సంవత్సరంలో చేరేందుకు ఈ నెల పదో తేదీన ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు వి.కొత్తూరు, లోవ కొత్తూరు పాఠశాలల ప్రిన్సి పాల్స్ నిర్మలకుమారి, ఎం.రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పాఠశాలల్లో ఐదో తరగతికి ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, ఇంటర్మీ డియెట్‌కు మధ్యాహ్నం రెండు నుంచి సాయం త్రం 4.30 గంటల వరకు ప్రవేశ పరీక్షలు జరుగు తాయన్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్య ర్థులు ఏపీబీఆర్ఏజీసీఈటీ.ఏపీసీఎఫ్ఎస్ఎస్ వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాల న్నారు. మరిన్ని వివరాలను 7989666393 నం బరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

సెట్రాజ్ సీఈఓగా మూర్తి బాధ్యతల స్వీకరణ



రమణయ్యపేటలో కార్యాలయంలో మూర్తికి స్వాగతం పలుకుతున్న సిబ్బంది

కాకినాడ రూరల్: యువజన సర్వీసుల శాఖ సెట్రాజ్ సీఈఓగా ఏవీఎస్ఎన్ మూర్తి బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడలో ఎస్ఈజెడ్ డిప్యూటీ కలెక్టరుగా ఇప్పటి వరకు పనిచేసిన మూర్తి బదిలీపై సెట్రాజ్‌కు వచ్చారు. రమణయ్యపేటలోని సెట్రాజ్ కార్యా లయంలో బాధ్యతలు చేపట్టిన ఆయనకు మేనే జర్ కాశీ విశ్వనాథ్, సూపరింటెండెంట్ సూరినారాయణ స్వాగతం పలికారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఇంటర్మీడి యెట్ పరీక్షలు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగాయి. మ్యాథ్స్, ఫిజిక్స్, బోటనీ విభాగంలో 22,098 మంది హాజరు కాగా 883 మంది గైర్హాజరయారు. ఒకేషనల్ విభాగంలో 1,828 మంది హాజరుకాగా 130 మంది గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ మీడి యట్ విద్యాశాఖాధికారి నూకరాజు తెలిపారు.

సీఎం జగన్ వెన్నంటే బీసీలు



చంద్రబాబు 2014లో బీసీలకు ఇచ్చిన హామీల పత్రాన్ని చూపుతున్న రాజబాబు, ప్రభాకర్

కాకినాడ రూరల్: తమ సంక్షేమం కోసం తపిం చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెన్నంటే ఉంటామని బీసీ నేతలు అల్లి రాజ బాబు, అనుసూరి ప్రభాకర్, గంజా సత్తిబాబు, సూరాడ రాజు పేర్కొన్నారు. రమణయ్యపేట వైద్యనగర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రీజనల్ కో ఆర్డినేటరు అల్లి రాజబాబు యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి జయహో బీసీ సభ ద్వారా బీసీ లకు హామీలు పేరిట మోసం చేసేందుకు చూస్తున్నారన్నారు. 2014 చంద్రబాబు 106హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు. నాయీ బ్రహ్మణులు, మత్స్యకారులను ఏ విధంగా అవమానించారో అందరికి తెలుసున న్నారు. గతంలో చంద్రబాబు బీసీ మ్యానిఫెస్టో కాపీలు మీడియా ముందు ఉంచి నెరవేర్చని హామీల గురించి వివరించారు. సీఎం జగన్ తమకు సముచిత స్థానం ఇచ్చారన్నారు. 50శాతం పైగా స్థానిక సంస్థలు, కార్పొరేష న్లలో స్థానం కలిపించారన్నారు. రాజ్యసభకు పంపారన్నారు. ఎమ్మెల్యే కురసాల కన్నబాబు యాదవులకు వాకలపూడిలో జిల్లా స్థాయి సామాజిక భవన నిర్మాణానికి విలువైన స్థలం కేటాయించారన్నారు. శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టరు అనుసూరి ప్రభాకర్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి వెనకే ఉంటామని, చం ద్రబాబు మాటలకు బీసీలు మోసపోవ ద్దన్నారు. కోమలి సత్యనారాయణ, కొత్తపల్లి గిరీష్ పాల్గొన్నారు.

అతివలకు చేయూత

- మహిళలను వ్యాపార వేత్తలుగా మారుస్తున్న పథకం
- ఏటా రూ.18,750 ఆర్థిక సాయం
- మూడు విడతల్లో రూ.540.79 కోట్లు అందజేత
- నిధులు నేరుగా మహిళల ఖాతాల్లోకి జమ
- జిల్లాలో నాలుగో విడతలో 1,01,759 మంది మహిళలకు రూ.190.80 కోట్ల లబ్ధి
- ఈ నెల 7వ తేదీన విడుదల చేయనున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



పిఠాపురం మండలం భోగాపురంలో చేయూత స్టోర్స్‌ను నడుపుతున్న మహిళ

కాకినాడ సిటీ: పండగలా వైఎస్సార్ ఆసరా సం బరాలు జరుగుతుండగానే, చేయూత పథకం కిం ద మహిళల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. ఈ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఏడాదికి రూ.18,750 అందజేస్తూ, స్వశక్తిపై ఎదిగేలా చేయూతనిస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మహిళల సమగ్రాభివృద్ధి, ఆర్థిక సాధికారతలో భాగంగా వైఎస్సార్ చేయూత పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకాన్ని 2020 ఆగస్టు 12న ప్రభుత్వం రూపొందించింది. 45 నుంచి 60 ఏళ్లున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన మహిళ లకు నాలుగు విడతల్లో రూ.75 వేల ఆర్థిక సాయం అందించే ప్రత్యేక సంక్షేమ కార్యక్రమమిది. కుటుం బ స్థాయిలో మెరుగైన జీవనోపాధిని అందిపుచ్చుకొ నేలా అవకాశాలు కల్పించడం, సంపద సృష్టి, ఆదా యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా సుస్థిర జీవనో పాధి కల్పించడమే ఈ పథకం లక్ష్యం.

టీడీపీ హయాంలో మహిళలకు మొండిచేయి

మహిళా సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క పథకం సరైనది లేదు. ఉమ్మడి రాష్ట్రానికి తొమ్మిదేళ్లు, విభజన రాష్ట్రానికి ఐదేళ్లు ముఖ్యమం త్రిగా ఉన్న చంద్రబాబు తమ కోసం అమలు చేసిన పథకం ఒక్కటీ కూడా లేదని మహిళలు పెదవి విరు స్తున్నారు. మహిళలకు బ్యాంకులు లింకేజీ రుణాలు ఇవ్వడం మినహా, వారి సంక్షేమానికి ప్రత్యేకంగా అమలు చేసింది శూన్యమే. 2014 ఎన్నికల సమ యంలో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని, ఎవ్వరూ బ్యాంకు రుణాలు చెల్లించ వద్దంటూ, అధికారం లోకి వచ్చాక చంద్రబాబు తమను మోసం చేశారని మహిళలు మండిపడుతున్నారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో కొత్త వాగ్దానాలతో ముందుకు వస్తున్న చంద్రబాబును తాము నమ్మే స్థితిలో లేమని వారు ఘంటాపథంగా చెబుతున్నారు.

వైఎస్సార్ సీపీ పాలనలో..

మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. వైఎస్సార్ చేయూత కింద 45–60 ఏళ్ల లోపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఏటా రూ.18,750 నేరుగా బ్యాంకు ఖాతాలకే జమ చేస్తు న్నారు. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగ నన్న తోడు, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద జిల్లాలో మహిళలకు కోట్లాది రూపాయల ఆర్థిక తోడ్పాటు లభిస్తోంది. వైఎస్సార్ ఆసరా కింద 4వ ఏడాది నిధులు నేరుగా ఎస్‌హెచ్‌జీల బ్యాంకు ఖాతాలకే జమ అయ్యాయి. మళ్లీ మహిళలకు వ్యక్తిగతంగా నాలుగో సంవత్సరం ఒక్కొక్కరికి చేయూత పథకం ద్వారా రూ. 18,750 అందజేస్తున్నారు. దీంతో మహిళల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.

చేయూత నిధులతో వ్యాపారాల వైపు

వైఎస్సార్ చేయూత పథకం కింద ప్రభుత్వం రిటైల్ వస్త్ర వ్యాపారంలో గుర్తింపు పొందిన లబ్ధిదారులకు మద్దతు ఇచ్చేందుకు బహుళజాతి కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుంది. పాడి రైతులకు పశు వులకు పెంపకం, పాల సేకరణ, కిరాణా షాపులు, వస్త్ర దుకాణాల ఏర్పాటు, పండ్లు, కూరగాయలు వంటివి కొనుగోలు కోసం ఆర్థిక సహాయం చేస్తుం ది. జీవనోపాధి తరహా వ్యాపారాలు నడిపేందుకు అవకాశం కల్పించింది. జిల్లాలో మూడు విడతలలో ఈ పథకం ద్వారా రూ. 540.79 కోట్ల సహాయం అందించింది. నాల్గో విడతలో ఈనెల 7వ తేదీన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి జిల్లాలో 1,01,759 మంది మహిళలకు రూ.190.80 కోట్లు మహిళల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారు.

సంవత్సరం	లబ్ధి పొందిన మహిళలు	ఖాతాల్లో జమ చేసింది (కోట్లలో..)
2020–21	87,506	164.10
2021–22	97,326	182.49
2022–23	1,03,576	194.20
2023–24	1,01,759	190.80

వైఎస్సార్ చేయూత ఆర్థిక తోడ్పాటుతో జీవనోపాధిని అభివృద్ధి చేసుకున్న వారి వివరాలు..

జీవనోపాధి	రాణిస్తున్న మహిళలు
రిటైల్ వ్యాపారాలు	3,388
వస్త్ర వ్యాపారం	1,245
డెయిరీ	16,593
గొర్రెలు, మేకల పెంపకం	4,240
పెరటి కోళ్ల పెంపకం	519
ఆహార ఉత్పత్తులు	133
వ్యవసాయ ఉత్పత్తులు	2,392
ఇతర వృత్తుల్లో రాణిస్తున్న వారు	1,216
మొత్తం	28,949

మూడు విడతలలో లబ్ధి పొందాం



జగనన్న ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. 45 ఏళ్లు పైబ డిన మహిళలకు ఏటా రూ.18,750 ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకున్నారు. కరోనా సమయంలో చేయూత నిధులు అకౌంట్‌లోకి జమ చేశారు. ఇప్పటికే మూడు విడతలుగా మహిళల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఈ నెల 7న నాల్గో విడత నిధులు అకౌంట్‌లో వేస్తారని ఆశతో ఎదురు చూస్తున్నాం.

– సూర్యకుమారి, తొండంగి

మెరుగుపడుతున్న జీవనోపాధి



చేయూత పథకం నిరుపేద మహిళలకు వరం. లబ్ధిదా రులు వస్త్ర వ్యాపారం, కిరాణా దుకాణం, పాడి పరిశ్రమ ఏర్పాటు చేసుకొని లబ్ధి పొందుతున్నారు. ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. ముఖ్యంగా పాడి పరిశ్రమ ద్వారా మహిళలు నిత్యం అదనపు ఆదాయం పొందు తున్నారు. మూడు విడతల్లో రూ. 540.79 కోట్లు చేయూత పథకం ద్వారా నిధులు అందించాం. ఇప్పుడు మళ్లీ నాలుగో విడత 1,01,759 మంది మహి ళలకు రూ.190.80 కోట్లు జమ చేయనున్నారు.

– కె.శ్రీరమణి, డీఆర్‌డీఏ పీడీ, కాకినాడ జిల్లా

సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.82 కోట్లు



సత్యదేవుని హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

అన్నవరం: శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి హుండీల ద్వారా గత 34 రోజులకు గాను రికార్డు స్థాయిలో రూ.1,82,53,964 ఆదాయం సమకూరింది. దేవస్థానంలోని హుండీలను బుధవారం తెరచి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. ఈ కానుకల్లో నగదు రూ.1,76,78,844 కాగా, చిల్లర నాణేలు రూ.5,75,120 వచ్చాయని దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ కె.రామచంద్రమోహన్ తెలిపారు. వీటితో బాటు బంగారం 19 గ్రాములు, వెండి 1,580 గ్రాములు వచ్చిందని తెలిపారు. స్వామివారి దర్శనానికి భక్తులు ఎక్కువగా విచ్చేసే మాఘమాసం, దానికితోడు 20 రోజులుగా రత్నగి రిపై జోరుగా వివాహాలు జరుగుతుండడం, ఇతర ప్రాంతాలలో వివాహాలు చేసుకున్నవారు కూడా పెద్ద సంఖ్యలో సత్యదేవుని ఆలయానికి రావడంతో ఆదాయం పెరిగింది. రికార్డు స్థాయిలో రోజుకు సరాసరిన రూ.5,07,054 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

విదేశీ కరెన్సీ

సత్యదేవుని హుండీల ద్వారా పెద్ద మొత్తంలో విదేశీ కరెన్సీ కూడా లభించింది. అమెరికా డాలర్లు 137, సింగపూర్ డాలర్లు 39, ఆస్ట్రేలియా డాలర్లు 20, యూరోలు 75, కెనడా డాలర్లు ఐదు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఒమెన్ బైసాలు 800, మలేషియా రిం గిట్స్ 31 లభించాయి. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, ఈఓలతో బాటు పెద్దాపురం మరిడమ్మ తల్లి దేవస్థానం ఈఓ రామ్మో హన్‌రావు పాల్గొన్నారు. హుండీలలో వచ్చిన నగదు ను స్థానిక యూనియన్ బ్యాంకుకు తరలించారు.

రత్నగిరిపై భక్తుల రద్దీ

- సత్యదేవుని దర్శించిన 40 వేల మంది
- రెండు వేల వ్రతాల నిర్వహణ
- అన్ని విభాగాల ద్వారా రూ.40 లక్షల ఆదాయం



సత్యదేవుని దర్శనానికి క్యూ లో నిల్చున్న భక్తులు

అన్నవరం: రత్నగిరి సత్యదేవుని ఆలయం బుధ వారం వేలాదిగా తరలివచ్చిన భక్తులతో కిటకిట లాడింది. మాఘ బహుళ ఏకాదశి పర్వదినం కావడం తో ఉదయం నుంచి భక్తులు సత్యదేవుని ఆలయానికి పోటెత్తారు. వీరంతా సత్యదేవుని వ్రతాలాచరించి స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో స్వామివారి ఆలయ ప్రాంగణం, క్యూ లైన్లు, వ్రత మంటపాలు, విశ్రాంత మంటపాలు కిక్కిరిసిపోయాయి. సుమారు 40 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించి పూజలు చేశారని అధికారులు తెలిపారు. స్వామివారి వ్రతాలు రెండు వేలు జరిగాయి. స్వామివారి దర్శనా నికి గంట, ప్రదక్షిణ దర్శనానికి అరగంట సమయం పట్టింది. సత్యదేవుని దర్శించిన భక్తులు సప్తగోకులం లో ప్రదక్షిణ చేసి రావిచెట్టు వద్ద జ్యోతులు వెలిగించి పూజలు చేశారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానా నికి రూ.40 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ రామచంద్రమోహన్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఘనంగా సత్యదేవునికి ఏకాదశి పూజలు

ఏకాదశి పర్వదినం సందర్భంగా రత్నగిరి సత్య దేవునికి ఘనంగా పూజలు చేశారు. ఉదయం ఏడు గంటలకు స్వర్ణ పుష్పాలతో అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. తరువాత ఉదయం తొమ్మిది గంటల నుంచి 11 గంటల వరకు సహస్ర పుష్పార్చన నిర్వహించారు. అనంతరం స్వామివారికి పండితులు నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

కలెక్టర్ కృతికా శుక్లా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

కాకినాడ సిటీ: ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికలను జిల్లాలో ప్రశాంత, ఆదర్శ వాతావరణంలో నిర్వహించేం దుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలె క్టర్ కృతికా శుక్లా రాజకీయ పార్టీలను కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని గుర్తింపు పొం దిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహణ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భం గా మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఫ్లయింగ్ స్క్వాడ్లు, నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల వ్యయం అకౌంటింగ్, ఎంసీఎంసీ, నోడల్ అధికారుల విధులు, సీ విజిల్ యాప్ వినియోగం వంటి అన్ని అంశాలపై రాజకీయ పార్టీల ప్రతిని ధులకు జిల్లా ఎన్నికల విభాగం అధికారులు అవగా హన కల్పించి, సందేహాలను నివృత్తి చేశారు. ఎన్ని కల ప్రవర్తన నియమావళికి సంబంధించి రాజకీయ పార్టీలు, పోటీలోని అభ్యర్థులు పాటించాల్సిన అం శాలను వివరించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటిం చిన నాటి నుంచి నియమావళి అమలులోకి వస్తుం దన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబం ధించి జిల్లా విద్యాశాఖ అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్, 85 సం వత్సరాల వృద్ధులు, 40 శాతం మించిన వైకల్యాలు గల దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని తెలిపారు. కాకినాడ, పెద్దాపురం డీఎ ల్డీవోలు పి.నారాయణమూర్తి, కేఎస్ఎస్‌వీ ప్రసాద్ రాజు, ఎంసీసీ నిబంధనలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. రాజ కీయ పార్టీల ప్రతినిధులు రావూరి వెంకటేశ్వ రరావు, గదుల సాయిబాబా, పెద్దిరెడ్డి రవికిరణ్, సబ్బారపు అప్పారావు, వల్లూరి రామమోహన్, కాళ్లూరి కృష్ణ మోహన్, ఎన్నికల విభాగం డీటీఎం జగన్నాథం పాల్గొన్నారు.

అన్నదాతలకు ఇన్‌పుట్ సబ్సిడీ

- 29,730 మంది రైతులకు రూ.23.05 కోట్లు పంపిణీ
- కలెక్టర్ కృతికా శుక్లా



రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మెగా చెక్కును పంపిణీ చేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

కాకినాడ సిటీ: గత డిసెంబర్ నెలలో మిచాంగ్ తుపాను కారణంగా జిల్లాలో పంటలు నష్టపోయిన 29,730 మంది వ్యవసాయ, ఉద్యాన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.23.05 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ అందించిందని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి పంటలు నష్టపోయిన 11,59,126 మంది వ్యవసాయ, ఉద్యాన రైతులకు 1,294.58 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. కార్యక్రమానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కృ తికా శుక్లా, జేసీ సీవీ ప్రవీణ్‌ఆదిత్య, రైతు లబ్ధిదారు లతో కలిసి పాల్గొన్నారు. ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతాంగ సంక్షేమం ప్రాధాన్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమా లను వివరించారు. అదే విధంగా సీఎం జిల్లా రైతు లతో ముచ్చటించారు. అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా రైతులకు జిల్లాలో 2023 డిసెంబర్ నెలలో మిచాంగ్ తుపాను ప్రభావంతో కురిసిన అధిక వర్షాల పంటలు నష్టపోయిన వ్యవసాయ, ఉద్యాన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జిల్లాలో 12,006.07 హెక్టార్ల విస్తీర్ణంలో వ్యవసాయ పం టలు నష్టపోయిన 27,980 మంది రైతులకు రూ. 21 కోట్ల 98 లక్షల మొత్తాన్ని 533.894 హెక్టార్లలో ఉద్యాన పంటలు నష్టపోయిన 1750 మంది రైతు లకు రూ.కోటి 6 లక్షల 56 వేల 532 రాయితీ మొత్తాలను పంపిణీ చేశామన్నారు. ప్రకృతి విప త్తుల వల్ల నష్టపోయిన రైతులకు సత్వర ఉపశ మనం కల్పిస్తూ ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి అదే సీజన్ ముగిసేలోపే నష్ట పరిహారం అందిస్తు న్నందుకు హాజరైన లబ్ధిదారు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి, కలెక్టర్‌కు, వ్యవ సాయ, ఉద్యాన అధికారులకు ధన్యవాదాలు తెలి పారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్.విజయకు మార్, జిల్లా ఉద్యాన అధికారి నేతల మల్లికార్జున రావు, వ్యవసాయ, ఉద్యాన అధికారులు, లబ్ధిదా రులు రైతులు పాల్గొన్నారు.

రైతులంతా సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



మాది పెద్దాపురం మండలం పులిమేశ్వరం గ్రామం. మా గ్రామంలో మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని ఉన్నదంతా పెట్టుబడి పెట్టి అరటి సాగు చేశారు. పంట బాగా పండి మంచి ఆదాయం చేతికి అందుతుందని ఎదురు చూస్తున్న వేళ, గత డిసెంబర్ నెలలో భారీ వర్షాలతో మిచాంగ్ తుపాన్ మా పాలిట దురదృష్టంలా విరుచుకుపడింది. కళ్లెదుటే నష్టపోయిన పంటను చూసి నిరాశతో కుమిలిపోతున్న నాకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ అందించి ఆదుకుంది. మళ్లీ సాగు చేసి నేనూ, నా కుటుంబం నిలదొక్కుకున్నాం. పంట నష్టపోతే అదే సీజనులో సహాయం అందించి ఆదుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి నా లాంటి రైతు లందరూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

– మౌలి వీరవెంకట సత్యనారాయణ, ఉద్యాన రైతు, పులిమేశ్వరం, పెద్దాపురం మండలం

ఆర్‌బీకేలు రైతులకెంతో ప్రయోజనం



గత ఏడాది సంభవించిన తుపాను కారణంగా కౌలుకు సాగు చేసిన నా పంటకు తీవ్ర నష్టం జరిగింది. తిరిగి సాగు చేసి నిలదొక్కుకునేందుకు నా దగ్గర పెట్టుబడి లేక, సమస్య నుంచి ఎలా గట్టెక్కాలని మదన పడుతున్న నాకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన పెట్టుబడి సహాయం ఒక వరంలా ఆదుకుంది. ఆపద సమయంలో కొండంత అండగా నిలిచి ఆదుకుంటున్న ప్రభుత్వానికి మాలాంటి చిన్న, కౌలు రైతులందరూ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం. రైతు భరోసా కేంద్రాలు మాకెంతో ప్రయోజనకరంగా నిలుస్తున్నాయి.

– ఏళ్ల దుర్గారావు. పి వేమవరం, సామర్లకోట మండలం

నేడు రత్నగిరిపై ‘ప్రసాద్’ పనులకు శ్రీకారం



ప్రసాద్ స్కీం నిధులతో నిర్మించనున్న అన్నదాన భవనం నమూనా

అన్నవరం: స్థానిక వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో భక్తులకు సౌకర్యాల కల్ప నలో మరో కీలక అంకానికి గురువారం శ్రీకారం చుట్టనున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రముఖ పుణ్యక్షే త్రాలను అభివృద్ధి చేసేందుకు పిల్‌గ్రిమేజ్ రీజువెనే షన్ అండ్ స్పిర్ట్యువల్ అగ్మంటేషన్ డ్రైవ్ (ప్రసాద్) స్కీం కింద దేవస్థానానికి రూ.20.06 కోట్లు మం జూరు చేసింది. ఈ నిధులతో చేపట్టే నిర్మాణ పను లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చ్యువల్‌గా గురువారం ప్రారంభించనున్నారు. పాత టీటీడీ సత్రం స్థలంలో రెండంతస్తుల అన్నదాన భవనం, ప్రస్తుత అన్నదాన భవనం వద్ద క్యూ కాంప్లెక్స్, ప్రకాష్ సదన్ వెనుక గల పార్కింగ్ ప్రదేశంలో టాయిలెట్ బ్లాక్ ల నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఉదయం 11 గంటలకు సత్యదేవుని వార్షిక కల్యాణ మండపం వద్ద జరిగే ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ వంగా గీత, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, ప్రత్తి పాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్, దేవ స్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ కె.రామచంద్ర మోహన్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొం టారని దేవస్థానం అధికారులు తెలిపారు.

క్లుప్తంగా

రైలు ఢీకొని వ్యక్తి మృతి

తుని: స్థానిక రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నవరం – హంసవరం మధ్యలో రైలు ఢీకొని గుర్తు తెలియని సుమారు 42 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడని హెడ్ కానిస్టేబుల్ జి.మోహనరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించామన్నారు. పట్టాలు దాటుతున్న అతడిని గుర్తు తెలియని గూడ్స్ రైలు ఢీకొన్నట్టు భావిస్తున్నామన్నారు. అతడి ఒంటిపై నలుపు టీషర్ట్, బ్లూ జీన్ ప్యాంట్ ఉందని, కుడి చేతిపై ఐలవ్ యూ సింబల్, కిశోర్ నిర్మల అనే పచ్చబొట్టు ఉన్నాయన్నారు.

గడ్డి మందు తాగిన యువకుడి మృతి

రాజానగరం: గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని స్థానిక పోలీసులు తెలిపారు. మండలంలోని పల్ల కడియానికి చెందిన వక్కాల వీర బాబు (20) తాగుడుకు బానిసై, జులాయిగా తిరుగుతుండేవాడు. తాను అడిగిన వెంటనే తల్లి మద్యానికి సొమ్ములు ఇవ్వలేదనే కోపంతో జనవరి 30న గడ్డి మందు తాగాడు. వెంటనే అతడిని చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని స్థానిక హెచ్‌సీ సత్యనారాయణ తెలిపారు.

మహిళను రక్షించిన రైల్వే పోలీసులు



మేరీని భర్త రమణకు అప్పగిస్తున్న రైల్వే పోలీసులు

తుని: ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన మహిళను రైల్వే పోలీసులు రక్షించారు. స్థానిక జీఆర్పీ ఎస్సై షేక్ అబ్దుల్ మారూఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం రత్నాయపేటకు చెందిన ముక్తి మేరీ (38) బుధవారం భర్తతో గొడవపడింది. తన పెద్ద కుమారుడితో కలిసి తుని రైల్వేస్టేషన్‌కు వచ్చింది. అక్కడ ప్లాట్‌ఫాం చివరలో ఆత్మహత్యకు పాల్పడుతున్న ఆమెను డ్యూటీ కానిస్టేబుల్ గణేష్ అడ్డుకుని రైల్వే పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఆమె భర్త రమణను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి మేరీని అప్పగించారు.

వాహనం.. సమ్మోహనం..

- కుక్కుటేశ్వరస్వామిని ఊరేగించే వాహనాలకు ఎంతో చరిత్ర
- సప్తనారీ హంస వాహనం పాదగయ క్షేత్రానికి ప్రత్యేకం



సుబ్రహ్మణశర్మ ఘనపాఠి



గజవాహనం



నంది వాహనం



భూత వాహనం

పిఠాపురం: దేవుళ్ల పెళ్లికి దేవలందరూ పెద్దలుగా వస్తారని ప్రతీతి. అందుకే కల్యాణ మహోత్సవాల సమయంలో దేవుళ్లను దర్శించుకోవడానికి భక్తులు అధికంగా తరలివస్తారు. అలాగే అన్ని పర్వదినాలలో ఆ దేవుడు భక్తులను అనుగ్రహించడానికి గ్రామోత్సవాల రూపంలో పురవీధుల్లో విహరిస్తారు. నలుగురు బోయిలు వివిధ వాహనాలపై దేవుడిని మోసుకొస్తుంటే జనాలు చూసి తరిస్తారు. అయితే దేవుళ్లను ఊరేగించే వాహనాలకు ఎంతో చరిత్ర, విశిష్టత ఉంటుంది. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి ఆలయంతో పాటు అన్ని శివాలయాల్లోనూ ప్రతి రోజు పరమశివుడు వివిధ వాహనాలపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహిస్తారు. మహా శివరాత్రి ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమైన నేపథ్యంలో ఆయా వాహనాల పరమార్థాన్ని ప్రముఖ వేద పండితుడు బ్రహ్మశ్రీ ద్విభాష్యం సుబ్రహ్మణ్యశర్మ ఘనపాఠి వివరించారు. ప్రపంచంలో ఏ ఆలయంలోనూ ఏ దేవుడికి లేని సప్తనారీ హంస వాహనం ఒక్క పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి వారికి మాత్రమే ఉందన్నారు. వందల ఏళ్లుగా ఈ వాహనంపై స్వామివారు ఊరేగుతున్నట్లు తెలిపారు.

గజ వాహనం

అమృతం కోసం క్షీర సాగర మథనం చేస్తున్న సమయంలో రెండు రెక్కలు, నాలుగు దంతాలతో ఒక ఐరావతం (ఏనుగు) ప్రత్యక్షమైంది. ఆ ఐరావతాన్ని పరమశివుడు అధిరోహించడంతో పాటు అనుగ్రహించడంతో ఆ రూపంలో ఉండే వాహనంపై స్వామివారిని పర్వదినాలలో ఊరేగిస్తుంటారు.

నంది వాహనం

పరమశివుడి అనుగ్రహం కోసం నందీశ్వరుడు విశేష తపసు చేయగా ఆయనకు శివుడు నిత్య శివ సాన్నిధ్యాన్ని ప్రసాదించాడు. ఈ వాహనంపై స్వామివారిని దర్శిస్తే సకల సౌభాగ్యాలు ప్రాప్తిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

భూత వాహనం

త్రేతాయుగంలో రావణ బ్రహ్మ శివుని కటాక్షం కోసం ఘోర తపసు చేశాడు. దానికి మెచ్చిన మహాశివుడు ఆయనకు ప్రమద గణాధిపతులలో మహాబలుడు అనే పేరుతో నిత్య కైలాస నివాసాన్ని ప్రసాదించాడు. ఈ వాహనంపై స్వామివారిని దర్శించుకుంటే ధైర్యాన్ని ప్రసాదిస్తాడు.

ద్వాదశ స్తంభ వాహనం

ద్వాదశ జ్యోతిర్లింగాలుగా వెలసిన స్వామి వారి ప్రతి రూపాలుగా ద్వాదశ స్తంభాలతో ఉండే వాహనంపై స్వామివారిని ఊరేగిస్తారు. ఆ సమయంలో స్వామిని దర్శించుకుంటే కల్యాణం జరుగుతుందని నమ్మకం.

సప్తనారీ హంస వాహనం



సప్తనారీ హంస వాహనం

చిత్రరథుడు అనే గంధర్వుడు సంగీత ప్రియుడు. సంగీతానికి మూలమైన సరిగమపదని అనే ఏడక్షరాల పేర్లతో ఏడుగురు కుమార్తెలకు జన్మనిచ్చాడు. ఆ ఏడుగురు కుమార్తెలు పరమ శివుడిని ప్రతినిత్యం కొలవడంతో శివుడు ప్రత్యక్షమయ్యాడు. తమ భుజస్కంధాలపై మిమ్మల్ని మోసే భాగ్యం కల్పించాలని వారు కోరగా అనుగ్రహించాడు. పిఠాపురం పాదగయ క్షేత్రంలో తపసు చేయడం ద్వారా మాత్రమే ఆ వరం సాధమవుతుందని చెప్పడంతో వారు అలాగే చేసి స్వామి అనుగ్రహం పొందారు. దీంతో ఏటా మహాశివరాత్రి పర్వదినాలలో సప్తనారీ హంస వాహనంపై స్వామివారు ఊరేగుతారు.

కల్యాణం.. కమనీయం



పిఠాపురం పాదగయ క్షేత్రంలో కుక్కుటేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పిఠాపురం: మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పాదగయ క్షేత్రంలో కుక్కుటేశ్వరస్వామి, రాజరాజేశ్వరి అమ్మవార్ల కల్యాణం బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లను పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెలను చేశారు. స్థానిక శ్రీ రామకృష్ణ వాసవీ కన్యకా పరమేశ్వరీ కల్యాణ మండపం వద్ద ఎదురు సన్నాహం నిర్వహించారు. గజవాహనంపై గ్రామోత్సవం అనంతరం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో కుక్కుటేశ్వరస్వామి, రాజరాజేశ్వరి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలు, నగలతో అలంకరించారు. ఆ విగ్రహాలను కల్యాణ వేదికపై అధిష్టింపచేశారు. ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఎంపీ, వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వంగా గీత కల్యాణోత్సవాల్లో పాల్గొన్నారు. వేద పండితులు ద్విభాష్యం సుబ్రహ్మణ్యశర్మ ఘనపాఠి ఆధ్వర్యంలో అర్చకులు చెరుకుపల్లి వెంకటేశ్వరశర్మ పూజలు జరిపారు. రాత్రి 8.32 గంటలకు స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో పులి నారాయణ మూర్తి, ఆలయ ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ఆగంటి ప్రభాకరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నన్నయ వర్సిటీలో అభివృద్ధి పనులకు శ్రీకారం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న వీసీ ఆచార్య పద్మరాజు

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో రూ.37.78 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీ ప్రాంగణంలో కొంతకాలంగా నిలిచిపోయిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ భవనానికి రూ.20.05 కోట్లు, ఎగ్జామినేషన్ భవనానికి రూ.8.25 కోట్లు, స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ భవన నిర్మాణానికి రూ.1.90 కోట్లు, పార్కింగ్ షెడ్‌కు రూ.8.3 లక్షల చొప్పున రూ.30.28 కోట్లు వెచ్చించి పెండింగ్ పనులను పునఃప్రారంభించనున్నారు. ఈ పనులు ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. యూనివర్సిటీకి అనుసంధానంగా ఉన్న కాకినాడలోని ఎంఎస్ఎన్ క్యాంపస్‌లో రూ.4.5 కోట్లతో మహిళా వసతి గృహాన్ని, రూ.3 కోట్లతో రోడ్లను నిర్మించనున్నారు. వీటి పనులను వీసీ ఆచార్య కె.పద్మరాజు లాంఛనంగా శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

385 గ్రామాల్లో ఓహెచ్‌ఆర్ ట్యాంకుల శుభ్రం

అమలాపురం రూరల్: జిల్లాలోని 22 మండలాల పరిధిలో ఉన్న 385 గ్రామ పంచాయతీల్లో ఓహెచ్‌ఆర్ ట్యాంకులను ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో బుధవారం శుభ్రం చేయించామని డీపీవో డి.రాంబాబు తెలిపారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగిందన్నారు. అన్ని ఓహెచ్‌ఆర్‌లను పంచాయతీ సిబ్బందితో సాయంలో శుభ్రం చేసి, క్లోరినేషన్ చేశామన్నారు. ప్రజల అందరికీ పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు గ్రామ పంచాయతీల్లో ఉన్న మంచినీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని కార్యదర్శులను ఆదేశించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం విజయవంతం చేసినట్లు తెలిపారు.

వివాహేతర సంబంధం కేసులో ఇద్దరికి జైలు

కాకినాడ లీగల్: వివాహేతర సంబంధం కేసులో ఇద్దరికి జైలుశిక్ష, జరిమానా విధిస్తూ కాకినాడ స్పెషల్ మొబైల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.ఉషాలక్ష్మికుమారి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామానికి చెందిన పాము సుబ్రహ్మణ్యంతో అయినవిల్లి మండలం సిరిపల్లి గ్రామానికి చెందిన సుధారాణికి 2007లో వివాహమైంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. సుబ్రహ్మణ్యం చెడు వ్యసనాలకు అలవాటు పడి మరో మహిళ నాగమణితో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. భార్యను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేశాడు. అలాగే సుబ్రహ్మణ్యం, నాగమణి కలిసి కాకినాడ రూరల్ మండలం గైగోలుపాడు సర్పవరం పరిధిలో రహస్యంగా కాపురం చేయసాగారు. ఆ విషయంపై సుధారాణి సర్పవరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు సుబ్రహ్మణ్యం, నాగమణిపై కేసు నమోదు చేశారు. కోర్టు విచారణలో ఇద్దరిపై నేరం రుజువు కావడంతో సుబ్రహ్మణ్యానికి మూడేళ్ల జైలు, రూ.4 వేలు జరిమానా, నాగమణికి నెల రోజుల జైలు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

26 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం



రైసుమిల్లులో పట్టుబడిన బియ్యంతో విజిలెన్స్ అధికారులు

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట మండలం తాపేశ్వరంలోని శ్రీ విఘ్నేశ్వర మోడ్రన్ రైస్ మిల్‌పై బుధవారం సివిల్ సప్లయిస్, విజిలెన్స్ అధికారులు దాడి చేశారు. మండలంలోని వెలగతోడుకు చెందిన ఎరుబండి సురేష్ మోటారు సైకిల్‌పై సుమారు 120 కేజీల బియ్యాన్ని రైస్‌మిల్లుకు తరలిస్తుండగా విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. విచారించగా తెల్లకార్డుదారుల నుంచి కిలో రూ.16కి బియ్యాన్ని కొనుగోలు రైస్‌మిల్లుకు రూ.20కి విక్రయిస్తున్నట్టు తేలిందని రీజినల్ విజిలెన్స్ ఎస్పీ కేఎస్ఎస్‌వీ సుబ్బారెడ్డి తెలిపారు. 26.787 టన్నుల పీడీఎస్ బియ్యంతో పాటు 50 క్వింటాళ్ల నూక, 724 క్వింటాళ్ల ధాన్యం, 124.30 క్వింటాళ్ల రంగుమారిన ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మిల్లు నిర్వహిస్తున్న అనపర్తి మండలం రామవరానికి చెందిన కర్రి దత్తాత్రేయ గురుకృష్ణారెడ్డి, బియ్యాన్ని తరలించిన సురేష్‌లపై కేసు నమోదు చేశారు. దాడుల్లో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు, నాగ వెంకటరాజు, విజయ్ కుమార్, జగన్నాథరెడ్డి, సీఎస్‌డీటీ అలీషా పాల్గొన్నారు.

టీ పొడి దుకాణాలపై విజిలెన్స్ దాడులు



టీ పొడి దుకాణంలో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరంలోని టీపొడి తయారీ దుకాణాలపై విజిలెన్స్, రెవెన్యూ, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు బుధవారం దాడి చేశారు. టౌన్ హాల్ రోడ్డులోని రెండు టీ రీప్యాకింగ్ హోల్‌సేల్ షాపులను తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో నందిని టీ ట్రేడర్స్‌పై కేసు నమోదు చేశారు. రంగు మెరుగు కోసం నిషేధిత సింథటిక్ ఫుడ్ కలర్‌ను టీపొడిలో కలపడాన్ని గుర్తించారు. రెండు టీపౌడర్ ప్యాకెట్లను ల్యాబ్‌కు పంపారు. టీపొడిని కల్తీ చేయడానికి ఉపయోగిస్తున్న టార్ట్రాజైన్ (పసుపు) 1.423 కిలోలు, సన్ సెట్ పసుపు 4.119 కిలోలు, బ్రిలియంట్ బ్లూ 0.268 కిలోల సింథటిక్ రంగులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే టీ పొడి ప్యాకెట్లపై ప్యాకింగ్ వివరాలు, కన్స్యూమర్ కేర్ వివరాలు లేకపోవడంతో లీగల్ మెట్రాలజీ అధికారులు రెండు కేసులు నమోదు చేశారు. గృహ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నందున వాటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. టీపొడిని కల్తీ చేసేందుకు సింథటిక్ రంగులను ఉపయోగించిన నేపథ్యంలో సంబంధిత పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. అనంతరం భారతి టీ ఎంటర్‌ప్రైజెస్‌ను తనిఖీ చేశారు. అక్కడ ప్యాకింగ్, కన్స్యూమర్ కేర్ వివరాలు లేకపోవడంతో లీగల్ మెట్రాలజీ అధికారులు రెండు కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు, నాగ వెంకటరాజు, జగన్నాథరెడ్డి, భార్గవ మహేష్, రెవెన్యూ, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా లూర్థుమాత యాత్రా మహోత్సవం



ఆర్‌సీఎం చర్చిలో భక్తుల రద్దీ



లూర్థుమాత

యానాం: యానాంలో ఫ్రెంచి పరిపాలన కాలంలో 1853లో నిర్మితమైన రోమన్ కేథలిక్ చర్చి ఆవరణలో లూర్థుమాత యాత్రా మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఊరేగింపునకు యానాం, జార్జిపేట, నీలపల్లి, ఇంజరం, కాజులూరు, తాళ్లరేవు మండలాల నుంచి, పరిసర ప్రాంతాల నుంచి వేలాదిగా మతాలకతీతంగా జనం తరలివచ్చారు. లూర్థుమాతను దర్శించుకున్నారు. ఫాదర్ బాలశౌరి, ఫాదర్ మరియదాసు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాగా.. 1957 నుంచి పవిత్ర లూర్థుమాత ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఏరోబిక్స్ తరగతులు



ఏరోబిక్స్ తరగతుల్లో పాల్గొన్న యువకులు

కంబాలచెరువు: స్థానిక ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏరోబిక్స్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకూ శిక్షణ జరిగిందన్నారు. ప్రతి రోజూ సుమారు 2 వేల మంది క్రీడలు, వ్యాయామం, యోగా, పరుగు, నడక వంటి ఆరోగ్య కార్యక్రమాలు చేసుకునే వేదికగా ఆర్ట్స్ కళాశాల మైదానం నిలిచిందన్నారు. మనిషికి ఆరోగ్యానికి మించిన ధనం మరొకటి లేదన్నారు. పూర్వ విద్యార్థుల సంఘ కార్యదర్శి సుధాకర్, కోశాధికారి విజయలక్ష్మి తదితరులు మాట్లాడారు. అక్కడకు విచ్చేసిన వారందరికీ టీ షర్టులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ గోపాలకృష్ణ, ముళ్ల మాధవ్, శిక్షకులు విజయ్, వీవీ లక్ష్మీ పాల్గొన్నారు.

ఇగ్నో కోర్సులపై అవగాహన

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): స్థానిక ఆర్ట్స్ కళాశాలను ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ కృష్ణారావు బుధవారం సందర్శించారు. స్టడీసెంటర్ కో ఆర్డినేటర్ ఎంఆర్ గౌతమ్‌తో కలిసి ఆయన ఎస్‌కేవీటీ కళాశాల, ఎస్‌కేఆర్ మహిళా కళాశాలలకు వెళ్లారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లపై సమీక్షించారు. ఇగ్నోలో అందిస్తున్న సర్టిఫికెట్, డిప్లమో కోర్సులపై అవగాహన కల్పించారు. రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్‌ను సందర్శించి న్యాయవాదులకు ఇగ్నో అందిస్తున్న కోర్సులను వివరించారు. అలాగే ఆల్టర్నేట్ రెసొల్యూషన్‌పై సర్టిఫికెట్, డిప్లమో కోర్సు కార్యక్రమానికి ఇగ్నో కేంద్ర కార్యాలయానికి సిఫారసు చేస్తామన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కోశాధికారి దుర్గాప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవ వసంతం మ్యాగజైన్ ఆవిష్కరణ



మ్యాగజైన్‌ను ఆవిష్కరిస్తున్న కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సురేష్ కుమార్

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరు జిల్లా ప్రభుత్వ విద్యాశిక్షణసంస్థ (డైట్)లో రూపొందించిన 2023–24 సంవత్సర మ్యాగజైన్ ' నవ వసంతం'ను బుధవారం విజయవాడలో కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఎస్.సురేష్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఛాత్రోపాధ్యాయులలో దాగిఉన్న వివిధ రకాల నైపుణ్యాలను వెలికి తీయటానికి ఇటువంటి మ్యాగజైన్ ఎంతో ఉపయోగపడుతుందని కమిషనర్ అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌డీవీ రమణ మాట్లాడుతూ ఈ సంచికలో 2022–24 బ్యాచ్, 2023–25 బ్యాచ్ ఛాత్రోపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది రాసిన వ్యాసాలు, కథలు, కవితలు, ఇతర విద్యావిషయక అంశాలతో అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు.

కడియపులంకలో ఆధ్యాత్మిక సందడి



బాలరాముడి చిత్రపటంతో ప్రత్యేక వాహనం

కడియం: కడియపులంక గ్రామంలో బుధవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మార్మోగింది. దశాబ్దాల చరిత్ర కలిగిన పాత పూల మార్కెట్‌లోని అభయాంజనేయస్వామి ఆలయం వార్షికోత్సవాన్ని ప్రతి ఏటా శివరాత్రికి ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలను బుధవారం నుంచి ప్రారంభించారు. వందల మంది ఆంజనేయస్వామి మాల ధరించి ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సంప్రోక్షణను నిర్వహించారు. ప్రజలంతా ఆరోగ్యం, సిరిసంపదలతో ఉండాలని కోరుతూ సప్తనదీ జలాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున మాలధారులు, నర్సరీ రైతులు, భక్తులు పాల్గొన్నారు. బాలరాముడి చిత్రపటంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనం ఆకట్టుకుంది. ఆలయ కమిటీ చైర్మన్ పల్ల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏటా అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి జాతర మహోత్సవం ఉంటుందన్నారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం రోజు భారీ అన్నసమారాధన జరుగుతుందని వివరించారు. ఈ మేరకు గ్రామస్తులతో కలిసి ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.